COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : ఫిబ్రవరి 12, 2016
విజయవాడ

# రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్, సభ్యులను వెంటనే నియమించాలి.

ఆంధ్రప్రదేశ్‌లో గత 7సం॥లుగా ఖాళీగా వున్న ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్, సభ్యులను వెంటనే నియమించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

దళిత, గిరిజన, పేద ప్రజల ఉద్యమ ఫలితంగా 2001లో ఆనాటి ప్రభుత్వం జస్టిస్ పున్నయ్య ఛైర్మన్‌గా, 5గురు సభ్యులతో ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఏర్పాటు చేసింది. జస్టిస్ పున్నయ్య కమీషన్ 5సం॥లు పనిచేసింది. తరువాత కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఏర్పడిన కమీషన్ రెండు సంవత్సరాలు పనిచేసింది. ఎన్నికల్లో పోటీ చేయడంవల్ల ఆనాటి ఛైర్మన్ తన పదవికి రాజీనామా చేశారు. 2007నుండి ఎవ్వరిని నియమించకపోవడంతో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ లేకుండా ఖాళీగా వుంది.

రాష్ట్రంలో దళిత, గిరిజనులపై దాడులు, అత్యాచారాలు, సాంఘీక బహిష్కరణలు పెరిగిపోతున్నాయి. పోలీసులు కొన్ని చోట్ల కేసులు నమోదు చేయకుండా రాజకీయం చేస్తూ పెత్తందారులకు ఉపయోగపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో బాధితులకి తమ గోడు చెప్పుకోవడానికి కనీసం ఛైర్మన్, సభ్యులు కూడా లేరు.

కావున తక్షణం ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్ మరియు సభ్యులను నియమించాలని డిమాండ్ చేస్తున్నాను.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి